నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

బుధవారం 18 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 18, 2023 | SURYAPET | పేజీలు : 12 PAGES

# కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమా

## ఆపత్కాలంలో అండగా సీఎం కేసీఆర్



- కుటుంబ పెద్దను కోల్పోయిన క్షణంలో ఆర్థిక భరోసా
- కారణంతో సంబంధం లేకుండా రూ.5లక్షల బీమా
- రూ.4వేల ప్రీమియం ప్రభుత్వమే చెల్లింపు
- తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలంతా అర్హులే
- మ్యానిఫెస్టోలో పొందుపర్చిన బీఆర్ఎస్
- రైతుబంధు తరహాలోనే అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన
- ఉమ్మడి జిల్లాలో 10.07 కుటుంబాలకు ప్రయోజనం
- మానవీయ కోణంలో గొప్ప పథకమంటూ ప్రశంసలు



అప్పటివరకు కుటుంబ పెద్దగా.. ఇంటికి ఆదెరువుగా ఉండి ధైర్యమిచ్చిన వ్యక్తి చనిపోతే ఆ బాధ వర్ణనాతీతం. ఓ వైపు మనిషి దూరమైన దుఃఖం... మరోవైపు అప్పటివరకు బాధ్యతలు మోసిన వ్యక్తి లేక పోవడంతో చుట్టుముట్టే ఆర్థిక సమస్యలు. వాటితో మానసికంగా కుటుంబం మరింత కుంగుబాటుకు గురవడం ఖాయం. పెద్ద దిక్కును కోల్పోయిన లోటు ఎవ్వరూ పూడ్చలేనిదైతే.. ఆర్థికంగా భరోసానిస్తే ఆ కుటుంబం ఎంతో కొంత నిలదొక్కుకునే అవకాశం మాత్రం ఉంటుంది. ఎంతో మంది నిరుపేదలు, సామాన్యులు వివిధ కారణాలతో కుటుంబ పెద్దను కోల్పోయి వీధిన పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణం నుంచి పుట్టిందే కేసీఆర్ బీమా పథకం. సమాజంలోని అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ మరో గొప్ప పథకాన్ని బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రైతు బీమా తరహాలో రాష్ట్రంలో తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ ఈ బీమా పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఎల్ఐసీ ద్వారా ప్రభుత్వమే ప్రీమియం కట్టనున్నది. ఎవరైనా కుటుంబ పెద్దను కోల్పోతే బాధిత ఫ్యామిలీకి రూ.5లక్షల నగదు అందనున్నది. ఈ పథకం కింద ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉమ్మడి జిల్లాలో 10.07 కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనున్నది.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ)

### నిరుపేదల జీవితాలకు భరోసా సీఎం కేసీఆర్



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో కేసీఆర్ బీమా పథకం ప్రవేశపెట్టడం అభినందనీయం. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి. నిరుపేద జీవితాలకు ఎల్లవేళ్లలా భరోసా ఇస్తున్నారు. కేసీఆర్ వల్లనే పేదలు నేడు ప్రశాంతంగా జీవిస్తున్నారు. ప్రతి పేద కుటుంబానికి బీమా సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉంది. పేదల కుంటుబాలకు ఆర్థిక భద్రత కల్పించడానికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది. ఎల్ఐసీ ద్వారా పేదలకు పూర్తి బీమా ప్రీమియం చెల్లించడం, 5 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించడమనేది ఇప్పటివరకు ఏ సర్కారు చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయి.

–బోయబోయిన భిక్షం, మూసీఒడ్డు సింగారం, పాలకవీడు మండలం

8లో..



రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన చామకూరి సాత్విక

# గురి కుదిరింది

## సూర్యాపేటను ఆర్చరీకి వేదిక చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

- సొంత ఖర్చులతో ఉచిత శిక్షణ
- రాష్ట్రస్థాయి పోటీలకు ఐదుగురు విద్యార్థుల ఎంపిక
- ఈ నెల 21న హైదరాబాద్‌లో పోటీలు
- సత్తా చాటేందుకు సిద్ధమవుతున్న క్రీడాకారులు

3లో..

సమైక్య పాలనలో అన్ని రంగాలతోపాటు క్రీడల్లోనూ అత్యంత నిర్లక్ష్యానికి గురైన సూర్యాపేటను స్వరాష్ట్రంలో జాతీయ పోటీలకు వేదికగా మార్చిన ఘనత మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిది. క్రీడలతో మీద ఉన్న ఆసక్తితో ఉమ్మడి జిల్లాలో ఎక్కడా అందుబాటులో లేకపోయినా స్థానికంగా విలువిద్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. భద్రాద్రి కొత్తగూడెం నుంచి కోచ్‌లను రప్పించి సొంత ఖర్చులతో ఉచిత శిక్షణ ఇప్పించారు. పట్టణానికి 48 క్రీడాకారులు ఇక్కడ క్రీడా నైపుణ్యం పెంపొందించుకోగా, తాజాగా ఇందులో ఐదుగురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం విశేషం. ఈ నెల 21న హైదరాబాద్‌లోని కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరుగనున్న జూనియర్స్ ఇండియన్ రౌండ్ విభాగంలో విలువిద్యలో తలపడేందుకు వారు సిద్ధమవుతున్నారు.

*– సూర్యాపేట టౌన్, అక్టోబర్ 17*

# సరిహద్దులో పారిశ్రామిక ప్రగతి

IVలో..

- చిన్న పరిశ్రమలకు కేరాఫ్‌గా దామరచర్ల
- ఆంధ్రాలో కరెంట్ కోతలు..
- తెలంగాణలో 24 గంటల విద్యుత్
- ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రా వ్యాపారుల ఆసక్తి
- స్థానికంగా పెరుగుతున్న ఉపాధి అవకాశాలు



దామరచర్ల మండలం ఇర్కిగూడెంలో ఏర్పాటు చేసిన ముగ్గు మిల్లు

ఆంధ్రా–తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన దామరచర్లలో పారిశ్రామిక రంగం పరుగులు తీస్తున్నది. సహజ వనరులైన నీరు, సున్నపురాయి పుష్కలంగా ఉండడం, సరిపడా భూమి అనుకూలంగా దొరుకడం, రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తుండడంతో ఇక్కడ కొత్త పరిశ్రమలు వెలుస్తున్నాయి. సిమెంట్ పరిశ్రమకు పేరుగాంచిన కృష్ణపట్టెలో పలు చిన్న, మధ్యతరహా పరిశ్రమలూ వెలుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కరెంట్ కోతలు, రాజకీయ బెదిరింపుల నేపథ్యంలో వ్యాపారాలు నడుపలేకపోతున్న వాళ్లు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే పలువురు ముగ్గు మిల్లులు ఏర్పాటు చేశారు. తాజాగా కృష్ణాగోదావరి స్టీల్ ప్లాంట్‌ను రూ.300కోట్లతో పునర్నిర్మిస్తున్నారు. తద్వారా స్థానికులకూ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ఆంధ్రాలో కోతలే గాక, కరెంటు బిల్లులూ అధికమేనని అక్కడి వ్యాపారులు చెప్తున్నారు.

*– దామరచర్ల, అక్టోబర్ 14*